క్లుప్తంగా

గంగమ్మకు బోనాల సమర్పణ

వీరబల్లె (రాయచోటి టౌన్): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మండల కేంద్రంలోని మహిళలు శనివారం ఉదయం అమ్మవారికి పొంగలి వండి బోనాలు సమర్పించారు. అలాగే రాత్రి అమ్మవారికి బోనాలతోపాటు తిరునాల నిర్వహించారు. రాత్రి చిత్రరంగంలో పురాతన రంగం అయిన తోలుబొమ్మలాట ప్రదర్శించున్నారు. స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు

సిద్దవటం : మండలంలోని కనుమలోపల్లె గ్రామ సమీపంలో వెలసిన శ్రీ మందగిరి శనేశ్వరస్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దవటం సుబ్రమణ్యంస్వామి మాట్లాడుతూ శనేశ్వరస్వామికి అత్యంత ప్రీత పదమైన రోజు శనిత్రయోదశి అని, దీంతో స్వామి వారికి తెల్లవారుజాము నుంచే పూజలు నిర్వహించామన్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు తైలాభిషేకం పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

పుల్లంపేట : మండల పరిధిలోని దళవాయిపల్లి, కొత్తపల్లి, కొమ్మనవారిపల్లి, అగ్రహారం పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ వెంకటనారాయణతో కలిసి రైల్వేకోడూరు ఎన్నికల అధికారిణి లీలా రాణి శనివారం పరిశీలించారు. రాబోయే ఎన్నికలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చొరవ తీసుకోవాలని ఆమె కోరారు. పోలింగ్ బూతులు వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్ కుమార్, వీఆర్ఓ సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

చిన్నమండెం : ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని జాతీయ రహదారి, కేశాపురం చెక్‌పోస్టు వద్ద ముమ్మరంగా వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. కార్లు, లారీలు, బస్సులు, వాహనాలను శనివారం అడుగడుగునా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేకుండా డబ్బు, బంగారం, వెండి వంటి విలువైన వస్తువులు తనిఖీలలో బయటపడితే కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాకాబందీ

రైల్వేకోడూరు : శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని రైల్వేకోడూరు పోలీస్ అధికారులు తెలిపారు. మండలంలోని అనంతరాజుపేటలో బెటాలియన్‌తో కలిసి పోలీస్ అధికారులు శనివారం నాకాబందీ నిర్వహించారు. గ్రామంలో తనిఖీలు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

రాయచోటి టౌన్ : పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, బాలుర హాస్టల్‌ను రాయచోటి కోర్టు జిల్లా 5వ అదనపు న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం హాస్టల్ వసతి గృహంలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారికి అందిస్తున్న ఆహారం, ఇతరా సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డాక్టర్ వచ్చి పరీక్షిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

కడియాలపల్లిలో శివాలయం నిర్మాణం

ఓబులవారిపల్లె : గోవిందంపల్లి పంచాయతీ కడియాలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి రూ.74 లక్షల విరాళాన్ని కడియాలపల్లి గ్రామస్తులు శనివారం అందజేశారు. దాదాపు రూ.2 కోట్ల అంచనాతో కడియాలపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా శివాలయాన్ని నిర్మిస్తున్నారు. ఇందుకు సంబంధించి భూమిపూజ చేశారు. గల్ఫ్ దేశంలో ఉన్న గ్రామస్తులు, స్థానికంగా ఉన్నవారు కలిసి రూ.74 లక్షలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ

ఓబులవారిపల్లె : పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా గర్భవతులు, బాలింతలు రక్తహీనతను నివారించవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనుసూయమ్మ పేర్కొన్నారు. శనివారం నూకనపల్లి గ్రామంలో పోషణ కార్యక్రమాన్ని అంగన్‌వాడీల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్ వాడీ టీచర్లు విమల, సుభాషిణీ, నాగమణి, గీత, సునీత, శ్యామల, జరీనా పాల్గొన్నారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

చిన్నమండెం : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని మల్లూరు, కొత్తపల్లె గ్రామాల్లో ఓటర్లకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన జగన్ పాలన

- సంక్షేమం, అభివృద్ధిలను ఆదరించండి.. ఆశీర్వదించండి
- ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె : ప్రజలందరూ మెచ్చేలా వైఎస్ జగన్ పాలన సాగిందని, మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిదంబర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉపేంద్రరెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, రమేష్‌రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ గుండా సురేంద్ర (సఖీ), యర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, కార్యదర్శి మల్లికార్జున రెడ్డి తదితర నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. గాండ్లపల్లె, చిన్నజంగంపల్లె, బండకాడ దళితవాడ, శెట్టిపల్లె కస్బా, పాలెంగడ్డ పాపన్నగారిపల్లె, దళితవాడ, దొడ్డిచేను వడ్డెపల్లె, దళితవాడ, ఎగువ దళితవాడ, దిగువ దళితవాడ, పరకల బండ బిడికి, కెకె దళితవాడ, కడియాల వాండ్లపల్లె, చిన్నబిడికిలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.



శెట్టిపల్లె గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

జగన్ పాలనలో బీసీలకు పెద్దపీట
– ఇంటింటా హర్షం వ్యక్తం చేసిన వడ్డెరలు

బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు, బ్యాక్ బోన్ అని జగన్ ప్రభుత్వం నిరూపించిందని దొడ్డిచేను వడ్డెపల్లెలో ఇంటింటా వడ్డెరలు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట వ్యక్తం చేశారు. గ్రామంలో శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్నింటిలో బీసీలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. వైఎస్సార్ చేయూత, నేతన్న హస్తం, రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు, ఆటోవాలాలకు ఆర్థిక సాయం, బీసీలకు చెందిన విద్యార్థుల తల్లులకు అమ్మఒడి తదితర పథకాల ద్వారా సింహభాగం బీసీలు లబ్ధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారని, అందుకు జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని బీసీలు ఆనందంగా శ్రీకాంత్‌రెడ్డికి తెలిపారు.

ఏకిల కులస్తులను బీసీలో చేర్చిన వైఎస్సార్
– జగన్‌కు అండగా ఉంటామన్న పాలెంగడ్డ పాపన్న గారిపల్లె వాసులు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తమకు ఏకిల కులస్తులను బీసీలో చేర్చడంతో తమకు రిజర్వేషన్లు కలిగాయని, వైఎస్సార్ మేలు మరువలేమంటూ పాలెంగడ్డ పాపన్నగారిపల్లెకు చెందిన ఏకిల కుటుంబాలు ఎమ్మెల్యే ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌కు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. దళితవాడలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి

బ్రహ్మరథం పట్టిన పరకల బండ బిడికి, చిన్నబిడికీలు

ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి పరకల బండబిడికి, చిన్నబిడికిలు బ్రహ్మరథం పట్టాయి. బిడికీలలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, గిరిజనులు, ప్రజలు ఉత్సాహంగా పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇంటింటా మహిళలు కర్పూర హారతులు పట్టి ఆత్మీయ స్వాగతాలు పలికారు.

గిరిజన యువకులు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి మద్దతు తెలిపి వెన్నంటే నడుస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిరుథ్‌రెడ్డి, ఆనంద్ రెడ్డి, ఎస్టీ నాయకుడు బుల్లి వెంకటరమణ, శ్రీను నాయక్, మహేంద్ర నాయక్, రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, యోగాంజులరెడ్డి, నరసింహారెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు



మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా

రాయచోటి అర్బన్ : సీఎం జగనన్న, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటిలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక టీడీపీ నేతలు అసత్య ఆరోపణలు చేయడం తగదని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగనన్న ఆశీస్సులతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి జరిగిందన్నారు. రాయచోటి ఆర్టీసీ బస్టాండు విస్తరణకు అవసరమైన స్థలాన్ని రెవెన్యూ నుంచి కేటాయింప చేసి, బస్టాండును అన్ని రకాల ఆధునిక వసతులతో ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మరింత మెరుగైన వైద్య సౌకర్యం కోసం రూ.23 కోట్లతో వందపడకల ఆసుపత్రి నిర్మించి అధునాతన వసతులను ఏర్పాటు చేశామన్నారు. పట్టణ వాసుల సౌకర్యార్థం నాలుగు అర్బన్ హెల్త్‌సెంటర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ భవనాలను, సభాభవనంను అందంగా తీర్చిదిద్దడంతోపాటు అందరినీ ఆకట్టుకునేలా పార్కు నిర్మాణంతో ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. గున్నికుంట్ల, సుండుపల్లె రోడ్డులను విస్తరించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడడం జరిగిందన్నారు. నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలకు అధునాతన రీతిలో భవనాల నిర్మాణంతోపాటు వసతుల కల్పన జరిగిందన్నారు. దశాబ్దాలుగా సిమెంట్ రోడ్లకు నోచుకోని రహదారులకు మురుగునీటి కాలువలతోపాటు సిమెంటు రోడ్లను నిర్మించామన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు రాయచోటి అభివృద్ధికి అలుపెరగని శ్రమపడుతుంటే టీడీపీ నేతలు ఇళ్లలో కూర్చుని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ఓబులవారిపల్లె : ముక్కవారిపల్లె గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతి అన్ని సీట్లు, 6, 7, 8వ తరగతులలో మిగిలి ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మార్చి 31వ తేదిలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

ఏపీ మోడల్ కాలేజీలో..

లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లిలోని ఏపీ మోడల్ కాలేజీలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి పరీక్ష రాసిన వారు ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ, ఎంపీసీ, ఎంఐసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఏపీ మోడల్ కాలేజీలో ఉచితంగా ఆంగ్ల విద్యాబోధన ఉంటుందని, ఎటువంటి ఫీజులు ఉండవని, ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదని, కావున ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకొని పూర్తి చేసిన దరఖాస్తులు ఏపీ మోడల్ స్కూల్‌లో అప్పజెప్పాలన్నారు.

‘ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం’

గాలివీడు : ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని మండల వైఎస్సార్‌సీపీ పార్టీ ఇన్‌చార్జి సుధీప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సీసీపల్లె గ్రామంలో మండల, గ్రామ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఉరకలు పెడుతోందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులు సంక్షేమ పథకాలను నేరుగా అందించడంలో దేశంలో మన రాష్ట్రం ఆదర్శమన్నారు. అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం జగనన్న వల్లనే సాధ్యమైందన్నారు. తిరిగి జగనన్నకు పట్టం కడితే రాష్ట్రంలో ఎక్కడా పేదరికం ఉండదని గుర్తు చేశారు. విద్యా, వైద్యం, వ్యవసాయంకు పెద్దపీట వేస్తూ మరో వైపు సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి, సర్పంచ్‌లు క్రిష్టారెడ్డి, కేశవరెడ్డి, ఉమా ప్రభాకర్, రామాంజులురెడ్డి, మాజీ ఎంపీపీ చిన్నరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పీలం మల్‌రెడ్డి, రఘు, విశ్వనాథరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ మస్తాన్, ఎన్.రమణారెడ్డి, బయారెడ్డి, రామేశ్వరంరెడ్డి, సీబీ గంగిరెడ్డి, బాబుల్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గడికోట సుధీప్‌రెడ్డి

విద్వేష రాజకీయాల నుంచి దేశాన్ని కాపాడుకుందాం

గాలివీడు : మతోన్మాద, విద్వేష రాజకీయాల నుంచి దేశ భవిష్యత్తును కాపాడుకుందామని, భగత్‌సింగ్ ఆశయాలను సాధిద్దామని అన్నమయ్య జిల్లా సీపీఐ కార్యదర్శి పీ.ఎల్.నరసింహులు పేర్కొన్నారు. శనివారం మండలంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముగ్గురు వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభక్తి స్ఫూర్తిని భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల వారసత్వంగా నేటి యువత స్వీకరించాలని కోరారు. నేడు మతోన్మాదం, విద్వేష రాజకీయాల ఆధిపత్యంలో దేశం నలిగిపోతోందని, నేడు అధికారంలో ఉన్న బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ తిరిగి అధికారాన్ని ఎలాగైనా సంపాదించాలని కుట్రలు చేస్తోందన్నారు. ఈ కుట్రల పట్ల దేశ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధీర్‌కుమార్, డీహెచ్‌పీఎస్ నాయకులు హరి, వీరభద్ర, నరసింహులు, గంగులయ్య, సుధాకర్, శ్రీనివాసులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి అర్బన్ : దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో ఉరికంబాన్ని సైతం నవ్వుతూ ముద్దాడిన భగత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న, ఆర్ఎస్‌యూ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పీడీఎస్‌యూ, ఆర్ఎస్‌యూ, ఏఐఎస్ఏల ఆధ్వర్యంలో వేర్వేరు ప్రదేశాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయాల సంఘాల నేతలు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



ప్రముఖుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ప్రజా సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

ఒంటిమిట్ట : సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, పెన్నా సిమెంట్ అధినేత వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండల పరిధిలోని సాలాబాదు పంచాయతీ, తప్పెటవారిపల్లె, దర్జీపల్లె గ్రామాలలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ ఈ రాష్ట్రాన్ని సంక్షేమ పాలన రాష్ట్రంగా ఎన్నుకోవాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే మనకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, ఇవే కాకుండా మరిన్ని కొత్త పథకాలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ కార్పొరేషన్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు గుజ్జల శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు లంక మల్లేశ్వర్‌రెడ్డి, ముమ్మడి పాపిరెడ్డి, గంగిరెడ్డి, నాగమల్లేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, నీలకంఠారెడ్డి, కూండ్ల ఓబుల్‌రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, తెలూరు శేషారెడ్డి, టక్కోలి శివారెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి

ఆలయ అభివృద్ధికి కృషి

గాలివీడు : మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణవీధి శిథిలావస్థలో ఉన్న శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపడతామని దేవదాయ శాఖ అధికారి సి.విశ్వనాథ్ పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలంలో పర్యటనలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ మల్లికార్జునస్వామి, కోనేరు గంగమ్మ ఆలయాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునఃనిర్మాణం నిమిత్తం ప్లాన్, నిర్మాణం వ్యయంను దేవదాయ, ధర్మాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (డీఈఈ)కి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు.

అనంతరం గేటు, నాలుగు రోడ్డు కూడలిలో గల శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణం, రాజగోపురం నిర్మాణం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, అర్చకులు కిషోర్ శర్మ, వీరారెడ్డి, రెడ్డిరిషేక్, మణికుమార్, హరికృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

రాయచోటి టౌన్ : ఎన్నికల కోడ్‌ను ఎవరు ఉల్లఘించినా కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ ఎరువుల అంగళ్ల యజమానులను హెచ్చరించారు. శనివారం రాయచోటి వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాయచోటి, లక్కిరెడ్డిపల్లె పరిధిలోని లక్కిరెడ్డిపల్లె, రామాపురం, వీరబల్లె, టి.సుండుపల్లె, సంబేపల్లె, చిన్నమండెం, గాలివీడు, రాయచోటి మండలాల్లోని అన్ని ఎరువులు, పురుగుల మందుల షాపుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందు వల్ల ఎరువులు ప్యాకెట్ల (బస్తాల)పై ప్రధాన మంత్రి మోదీ బొమ్మలను కనిపించనీయకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. బొమ్మ కనిపించనీయకుండా స్టిక్కర్లు అతికించాలని చెప్పారు. ప్రతి రోజు ప్రతి షాపులో ఎన్ని ప్యాకెట్లు విక్రయిస్తారో అన్నింటికీ స్టాక్ కనిపించే విధంగా ఉంచాలని, వాటికి నాయకుల ఫొటోలు కనపడనీయకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. అలా కాకుండా ఎవరైనా కనిపించే విధంగా విక్రయిస్తే మాత్రం అలాంటి షాపుల లైసెన్స్‌లు రద్దు చేయడంతో పాటు వారిపై ఎన్నికల సంఘం ఆమోదంతో కేసులు కూడా బనాయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి వ్యవసాయ శాఖ ఏడీ శ్రీలత, లక్కిరెడ్డిపల్లె ఏడీ జయవాణి, ఎనిమిది మండలాలకు చెందిన ఏవోలు పాల్గొన్నారు.



ఎరువుల అంగళ్ల యజమానులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రానాయక్

ఎంసీసీ నియామవళి పాటించాలి

రాయచోటి అర్బన్ : ఎన్నికల ప్రవర్తనా నియామవళి (ఎంసీసీ)ని అందరూ పాటించాలని ఎంసీసీ నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ బాసుబాబు కోరారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారి సూచనల మేరకు ట్రావెల్స్, బట్టల గోడౌన్‌లను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎంసీసీ అమలులో ఉన్నందున వస్త్రదుకాణాల యజమానులు సరైన బిల్లులు, ఇన్‌వాయిస్‌లతో మాత్రమే చీరలు తదితరాలను పెద్ద ఎత్తున నిల్వ ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, ఏఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్‌రెడ్డి

సిద్దవటం : పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ్‌రెడ్డి, రాజంపేట వైఎస్ఆర్‌సీపీ నాయకుడు ఆకేపాటి అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పార్వతీపురంలో శనివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందిస్తూ రాజంపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒకే ఒక మాటను ధైర్యంగా చెబుతున్నారన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని అడుగుతున్నారని, మంచి చేశాము కాబట్టి ప్రజల ముందుకు ధైర్యంగా వచ్చి తాము ఓట్లు వేయాలని అడుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ సిద్దవటం మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లెసుబ్బరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి వల్లిచాన్, మండల యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, స్థానిక సర్పంచ్ జానకిరామయ్య, ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శివయ్య, లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకట్, పార్టీ నాయకులు అరవ నారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, నాయాబ్‌రసూల్, మంచా వెంకటేష్, జానపాటి సుబ్బరాయుడు, వెంకట్‌రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేడారఘునాథ్‌రెడ్డి, ఆకేపాటి అనీల్‌కుమార్‌రెడ్డి

జగన్ సీఎం అయితేనే ప్రజారంజక పాలన

రాజంపేట టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతుందని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తనయుడు ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శనివారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సాయిభరత్‌రెడ్డితోపాటు వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సదంర్భంగా సాయిభరత్‌రెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకమై ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా దుస్తుల లాండ్రిలో దుస్తులు ఇస్త్రీ చేశారు. అలాగే టిఫిన్ సెంటర్‌లో దోసెవేసి వ్యాపారులతో కలివిడిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మరోమారు జగన్‌ను గెలిపిస్తే మీ అందరి కష్టాలు తీరుతాయని వ్యాపారులకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జెనుగు కృష్ణారావుయాదవ్, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జి వడ్డే రమణ, కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, నాయకులు డీలర్ సుబ్బరామిరెడ్డి, మిర్యాల సురేఖ, కొండయ్య, నాగరాజు, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ఉద్దేశం’



మైనార్టీలకు ఇఫ్తార్ విందును వడ్డిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : ఆకలి విలువను తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణం అలీమావాద్‌వీధిలోని కూబామసీదు వద్ద కౌన్సిలర్ షబ్బీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ ఇందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసంను పురస్కరించుకుని ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులలో ఆత్మీయత, సహృద్భావం ప్రస్ఫుటమవుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు చిల్లీస్ ఫయాజ్‌బాషా, ఫయాజుర్ రహిమాన్, రాయచోటి జుడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నేతలు బేపారి మహమ్మద్‌ఖాన్, ఫయాజ్ అహమ్మద్, గౌస్‌ఖాన్, నవరంగ్ నిస్సార్, సుగవాసి శ్యామ్, ఆనందరెడ్డి, జీఎండీ ఇర్షాద్, జాఫర్‌అలీఖాన్, అర్షద్, కలకడ మియా, నవాజ్‌క్రిష్, అబుజర్, కొత్తపల్లె ఇంతియాజ్, విక్కీదేవేంద్ర, మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిలను త్వరితగతిన పూర్తి చేయాలి



రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతుండటంతో.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.10 కోట్లతో నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి, రూ.13 కోట్లతో నిర్మిస్తున్న రెడ్డివారిపల్లి బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఆయన శనివారం వాటిని పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్లకు తగిన సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా తీరని కోరికగా ఉన్న రెండు బ్రిడ్జీలను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టాక నియోజకవర్గంలో ఎన్నో శాశ్వత పరిష్కారాలు, అభివృద్ధి చేశామని తెలిపారు. ముఖ్యంగా 26 గ్రామాలు, విద్యార్థులకు ఉపయోగపడే రైల్వే అండర్ బ్రిడ్జి, రెడ్డివారిపల్లె బ్రిడ్జి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, సుధాకర్ రాజు, చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సిద్దూ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీఎస్‌లో ముగిసిన వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

రాజంపేట : రాజంపేట ఏఐటీఎస్‌లో రెండు రోజులు చేపట్టిన వర్క్‌షాప్ ముగిసింది. శనివారం పైథాన్ కోడింగ్ అండ్ స్కిల్‌డెవలప్‌మెంట్ పేరిట వర్క్‌షాప్ నిర్వహించారు. నాంది ఫౌండేషన్, మహేంద్రప్రైడ్‌క్లాస్‌రూం ట్రైనర్ శరత్ రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. ఏపీఎస్ఎస్‌డీసీ(ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ) ద్వారా ఎలా ఉద్యోగాలు పొందవచ్చు తెలియజేశారు. హెచ్ఆర్ శిక్షణ ఇచ్చారు. భవిష్యత్తులో అన్ని రంగాల ఉద్యోగాలు పొందడానికి పైథాన్ లాంగ్వేజిలో పూర్తి అవగాహన కలిగివుండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ, ఈసీఈ హెచ్‌వోడీ సీహెచ్ నాగరాజు, ఈఈఈ విభాగాధిపతి పద్మలలిత, ఏపీఎస్ఎస్‌డీసీ కో–ఆర్డినేటర్ హరికృష్ణ, ఉమెన్‌ఎంపవర్‌మెంట్ కో–ఆర్డినేటర్ శ్యామాలదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.